క్లుప్తంగా

బొడ్రాయి ప్రతిష్ఠోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

మొయినాబాద్: మొయినాబాద్ మండల కేంద్రంలో బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే బొడ్రాయి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు వేద పండితులచే గణపతి పూజ, ప్రతిష్ఠాపన పూజలు నిర్వహించారు. రెండో రోజు శుక్రవారం హోమం, శనివారం బొడ్రాయి ప్రతిష్ఠాపన, బోనాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



హనుమాన్ దేవాలయంలో పూజలో పద్మశాలి సంఘం సభ్యులు

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని సర్దార్‌నగర్ సర్పంచ్ మునగపాటి స్వరూప నర్సింహులు పేర్కొన్నారు. గురువారం హనుమాన్ దేవాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ స్వామి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు భక్తి భావం అలవర్చుకోవాలన్నారు. దేవాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ నర్సింహులు, సంఘం సభ్యులు శివ కుమార్, పాండు, వెంకటయ్య, సత్తయ్య, సుదర్శన్, అనిల్, అశోక్, రమేశ్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

గోలి శ్రీనివాస్‌రెడ్డికి సత్కారం



శ్రీనివాస్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

ఆమనగల్లు: రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన గోలి శ్రీనివాస్‌రెడ్డిని గురువారం పలువురు సత్కరించి అభినందించారు. హైదరాబాద్‌లో శ్రీనివాస్‌రెడ్డిని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎంపీ మందా జగన్నాథ్, ఆమనగల్లు వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, భారతి సిమెంట్స్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ కొండల్‌రెడ్డి తదితరులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ



లక్ష్మమ్మ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

కడ్తాల్: మండలంలోని మైసిగండి ఆలయ పూజారి యాదగిరిస్వామి మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. గురువారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, లక్ష్మమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, సర్పంచ్‌లు లక్ష్మినర్సింహరెడ్డి, తులసీరాంనాయక్ తదితరులు ఉన్నారు.

ఘనంగా నూలుపూర్ణిమ గాయత్రియజ్ఞం



గాయత్రి యజ్ఞంలో పద్మశాలి నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయస్వామి ఆలయంలో గురువారం నూలుపూర్ణిమ గాయత్రియజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో రాఖీ పౌర్ణమి వేడుకల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పద్మశాలీయులు గాయత్రిదారణ చేశారు. అనంతరం ఎస్ఎస్‌సీ, ఇంటర్ ఉన్నత విద్యలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.10 లక్షలు విరాళం అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, పద్మశాలీసంఘం అధ్యక్షుడు బాలకృష్ణ, నాయకులు శివలింగం, పాల్గొన్నారు.

అనుబంధానికి ప్రతీక రక్షా బంధం



చేవెళ్ల: ముడిమ్యాలలో శేరి నర్సింగ్‌రావు, శ్రీనివాస్, దర్శన్‌లకు రాఖీ కడుతున్న సోదరిమణులు

అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్. ఈ రాఖీ వేడుకలను నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో కుటుంబ సభ్యులు ఎంతో ఆనందంగా జరుపుకొన్నారు. అక్కా, చెల్లెలకు చివరిదాకా తోడుంటాననే భరోసా కల్పిస్తూ రాఖీలు కట్టించుకున్నారు. ఆడపిల్లలకు తమ ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఒకరినొకరు స్వీట్లు తినిపించుకున్నారు. – చేవెళ్ల



షాద్‌నగర్‌రూరల్: వీర్లపల్లిశంకర్‌కు రాఖీ కడుతున్న మహిళా కాంగ్రెస్ నాయకులు



మొయినాబాద్‌రూరల్: ముదిగొండ రవియాదవ్‌కు రాఖీ కడుతున్న చెల్లెలు కృష్ణవేణి



కొందుర్గు: రావిర్యాలలో రాఖీ కడుతున్న సోదరి



షాద్‌నగర్‌రూరల్: బీజేపీ నాయకులకు కడుతున్న మహిళలు



మొయినాబాద్‌లో అన్నకు రాఖీ కడుతున్న చెల్లి



షాబాద్: రాఖీ కడుతున్న అనుషారెడ్డి



షాబాద్: పీసరి సతీష్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి



కేశంపేట: కొత్తూర్‌లోని ఎస్సీ హాస్టల్‌లో రాఖీ వేడుకల్లో ఎస్ఐ శ్రీనివాస్



శంకర్‌పల్లి: అన్నలకు రాఖీ కడుతున్న సోదరి

దేశంలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శం



కేతిరెడ్డిపల్లిలో ఆసరా పింఛన్ పత్రాలు అందజేస్తున్న శోభా

సర్పంచ్‌ల సంఘం మహిళా అధ్యక్షురాలు శోభావెంకట్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: సంక్షేమ పథకాలు అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని సర్పంచ్‌ల సంఘం మహిళా అధ్యక్షురాలు, కేతిరెడ్డిపల్లి సర్పంచ్ శోభావెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం కేతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో పెంచిన పింఛన్ పత్రాలను దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాలలో ఎటు చూసినా సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నామన్నారు. చాకలిగూడ, కాంచమొనిగూడ గ్రామాలలో సీసీ రోడ్లు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

పశు వ్యాధులపై అప్రమత్తత అవసరం

షాబాద్ పశువైద్యాధికారి డాక్టర్ స్రవంతి



పశువు వైద్యశిబిరంలో డాక్టర్ స్రవంతి

షాబాద్: పశువులకు వచ్చే వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి డాక్టర్ స్రవంతి పేర్కొన్నారు. గురువారం కుమ్మరిగూడ గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. పాడి పరిశ్రమతో జీవనం సాగించే రైతులకు మంచి ఆదాయం సమకూరుతుందన్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలు, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, నట్టల నివారణ టీకాలు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు జంగయ్య, లక్ష్మయ్య, యాదిరెడ్డి, వైద్యసిబ్బంది సాగర్, శ్రీకాంత్, కృష్ణయ్య పాల్గొన్నారు.

టికెట్ రేస్‌లో నంది ఎల్లయ్య వారసుడు



నంది నరహరి

చేవెళ్ల: రానున్న ఎన్నికల్లో చేవెళ్ల అసెంబ్లీ సీటుపై ఎంతో మంది ఆశావహులు ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ నుంచి చే వెళ్ల ఎమ్మెల్యే టికెట్ కావాలని దివంగతా ఎంపీ నంది ఎల్లయ్య వారసుడిగా ఆ యన సోదరుడి కొడుకు నంది నరహరి కోరుతున్నాడు. తాజాగా ఆయన కాంగ్రె స్ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చే సుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆరుసార్లు ఎంపీగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన నంది ఎల్లయ్య వారసుడిగా కాంగ్రెస్‌లో తనకు అవకాశం ఇవ్వా లని కోరినట్లు తెలిపారు. పార్టీ అధిష్టానం కూడా అవకాశం వచ్చినప్పుడు సముచిత స్థానం కలిస్తామని చెప్పింద న్నారు. ఎస్సీ నియోజకవర్గమైన చేవెళ్ల నుంచి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని పార్టీ అధిష్టానాన్ని కోరినట్లు ఆయన చెప్పాడు. ఎమ్మెల్యే టికెట్ కోసం గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. అధిష్టానం తనకు అవకాశం కల్పిస్తే పార్టీని చేవెళ్లలో గెలిపించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్‌లోనే మాజీ ఎంపీ నంది ఎల్లయ్య రాజకీయ జీవితం కొనసాగిందని అదే దారిలో తాను ఉడబోతున్నట్లు చెప్పారు.

ఎంపీ రంజిత్‌రెడ్డి వ్యాఖ్యలు బాధాకరం

పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్



మాట్లాడుతున్న షాబాద్ దర్శన్

మొయినాబాద్: గులాబీ కండువా కప్పుకున్నోళ్లకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇస్తామంటూ చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయంటూ కాంగ్రెస్ నేతలు తప్పుబట్టారు. ప్రజాధనాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలకే పంపిణీ చేస్తే ఊరుకోబోమని పీసీసీ సభ్యుడు, ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షాబాద్ దర్శన్ అన్నారు. గురువారం మొయినాబాద్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ రంజిత్‌రెడ్డి అన్యాయంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు ఇవ్వకుండా బీఆర్ఎస్ కార్యకర్తలకే పంచిపెడతామని చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. చేవెళ్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేసిందో చూపించాలన్నారు. హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణకు ఏడాది క్రితమే నిధులు మంజూరైనా పనులు ఎందుకు చేపట్టడంలేదని ప్రశ్నించారు. ఈ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా ఎంపీ, ఎమ్మెల్యేలు ఎందుకు నోరుమెదపరో అర్థం కావడంలేదన్నారు. 111జీవో బదులుగా 69 తీసుకొచ్చి నంబరు మార్చినట్టుందేగాని జీవోలో మార్పు లేదన్నారు. ఈ జీవో పరిధిలో ఉన్న 33 వేల ఎకరాల ప్రభుత్వ భూములపై ఎంపీ కన్నేశారని, పూర్తి వివరాలతో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ఇప్పటికే చందన్‌వెల్లి, సీతారాంపూర్, మోకిల భూములను పెట్టుబడిదారులకు, బడా కంపెనీలకు, రియల్ వ్యాపారులకు కట్టబెట్టారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాణయ్య, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు గణేష్‌గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేబుల్ రాజు, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాజేష్‌గౌడ్, వార్డు సభ్యుడు ఉమర్, రమేశ్, వినోద్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రహదారులకు మహర్దశ

బీటీ రోడ్లకు నిధులు మంజూరు




డబుల్ రోడ్డుగా మారనున్న రామేశ్వరం రోడ్డు

షాద్‌నగర్: నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధుల మంజూరుతో రహదారుల నిర్మాణానికి మహర్దశ లభించింది. పలు గ్రామాల్లో రెండు లైన్ల బీటీ రోడ్లను నిర్మించేందుకు గాను ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రభుత్వం నుంచి రూ.39కోట్లు మంజూరు చేయించారు. ఈ క్రమంలో పల్లెలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడనుంది. రోడ్డుపనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూ.39కోట్లతో పనులు..

నియోజకవర్గంలోని నందిగామ, కేశంపేట, ఫరూఖ్‌నగర్, మండలాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి, నందిగామ మండల పరిధిలోని చేగూరు నుంచి సింబాయసిస్ యూనివర్సిటీ, మజీద్ మామిడిపల్లి మీదుగా మామిడిపల్లి వరకు 6కిలోమీటర్ల డబుల్ లైన్ బీటీ రోడ్డుకు రూ.7కోట్లు, కేశంపేట పరిధిలోని సంగెంలో రెండు కిలోమీటర్ల ఇంటర్నల్ రోడ్డుకు రూ.2కోట్లు కేటాయించారు. జేపీ దర్గా నుంచి సంగెం మీదుగా వేములనర్వ వరకు మూడు కిలోమీటర్ల డబుల్ లైన్ ఏర్పాటునకు రూ.4కోట్లు ఖర్చుచేయనున్నారు. మంగలిగూడ నుంచి అల్వాల, కేశంపేట, కాకునూరు మీదుగా తొమ్మిదిరేకుల గ్రామం వరకు 5కిలోమీటర్ల డబుల్ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.6కోట్లు, ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని 44వ జాతీయ రహదారి నుంచి రామేశ్వరం, విఠ్యాల, కంసాన్‌పల్లి మీదుగా భీమారం వరకు 15కిలోమీటర్ల డబుల్ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.12కోట్లు, పీడబ్ల్యుయుడీ రోడ్డు కమ్మదనం నుంచి గంట్లవెల్లి, మధురాపూర్, శేరిగూడ మీదుగా పాపిరెడ్డిగూడ వరకు 10కిలోమీటర్ల దూరం డబుల్ బీటీ రోడ్డుకు రూ.8కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం నియోజకవర్గంలోని మూడు మండలాల్లో 41 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రూ.39 కోట్లు మంజూరు చేయించారు. దీంతో రోడ్డు పనులు శరవేగంగా నిర్వహిస్తున్నారు.

> **పల్లెలకు మరింత చేరువగా రవాణా సౌకర్యం**
>
> 
>
> ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి పెద్ద పీట వేసింది. నియోజకవర్గంలో పలు గ్రామాల మీదుగా డబుల్ బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.39కోట్లు మంజూరు చేసింది. తద్వార పల్లెలకు రవాణా సౌకర్యం మరింత మెరుగవుతుంది
>
> – అంజయ్య యాదవ్, ఎమ్మెల్యే, షాద్‌నగర్

నిందితులను కఠినంగా శిక్షించాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్ రెడ్డి

నందిగామ: చరిత్ర కలిగిన శివ లింగాన్ని ధ్వంసం చేసిన నిందితులను గుర్తించి, వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధి నర్సప్పగూడ వెంకటగిరి కొండపై ధ్వంసమైన శివ లింగాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో అనేక చోట్ల దేవాలయాలు ధ్వంసం అవుతున్నాయని, దుండగులను పట్టుకోవడంలో పోలీసులు విఫలమవుతున్నారని ఆరోపించారు. ఇలాంటి సంఘ విద్రోహ శక్తులను పోలీసులు గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని కోరారు. లేని యెడలా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బాబయ్య, చెట్ల వెంకటేశ్, రాచయ్య, లక్ష్మణ్, ఋషికేష్, అరవింద్ చారి, అశోక్, వెంకటేశ్, ఆంజనేయులు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి

వీఐహెచ్ఈ హైదరాబాద్ స్వామి దివ్యబోధనంద



స్వామి దివ్యాబోధనందను సన్మానిస్తున్న కృష్ణారావు, డాక్టర్ దీపిక

మొయినాబాద్‌రూరల్: కృషి, పట్టుదలతో విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని ఛేదించాలని హైదరాబాద్ వీఐహెచ్ఈ స్వామి దివ్యబోధనంద అన్నారు. గురువారం మండల పరిధిలోని భాస్కర ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డే ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుమగ్న పట్నాయక్ అధ్యక్షతన కొనసాగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ వీఐహెచ్ఈ స్వామి దివ్యబోధనంద, జేబీ గ్రూప్ విద్యా సంస్థల కార్యదర్శి కృష్ణారావులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులకు సహకరించాలని సూచించారు. ఉన్నత విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. అనుకున్న లక్ష్యాలు సాధించేందుకు విద్యార్థులకు పట్టుదల ఎంతో ముఖ్యమన్నారు. క్రమ శిక్షణతో ఉన్నత విద్యలో మెలుగుతూ నాణ్యమైన విద్యను అలవర్చుకునేందుకు కృషి చేయాలన్నారు. భాస్కర ఇంజనీరింగ్ కళాశాలలో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని జేబీ గ్రూప్ విద్యా సంస్థల కార్యదర్శి కృష్ణారావు సూచించారు. విద్యార్థుల హాజరుపట్టికతో పాటు ప్రతినిత్యం కళాశాలకు వెళ్తున్నారా? లేదా? అనే వాటిపై తల్లిదండ్రులు నిమగ్నం కావాలన్నారు. పట్టుదలతో చంద్రయాన్–3 చంద్రమండలానికి చేరిందని దానిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి దీపిక, డాక్టర్ ఎస్ఎస్ దసక, ప్రిన్సిపాల్ సుమగ్న పట్నాయక్, ఫార్మసీ శ్రీనివాస్‌రావు, ఎస్.రాజశేఖర్‌రెడ్డి, మోహన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం



కొత్తూర్: ఆర్థిక సాయం అందిస్తున్న కౌన్సిలర్ హేమ

కొత్తూర్: మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో విద్యుత్ ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబానికి కౌన్సిలర్ ఆర్థిక సాయం అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి..విద్యుత్ ప్రమాదంలో గాయపడిన పవన్ కుటుంబ సభ్యులకు కౌన్సిలర్ హేమ రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. బాధితుని కుమారుడికి ప్రస్తుత విద్యా సంవత్సరం స్కూల్ ఫీజు చెల్లించనున్నట్లు ఆమె తెలిపారు. వార్డులో విద్యుత్ వైర్ల సమస్యను త్వరగా పరిష్కరించాలని మున్సిపల్, విద్యుత్ అధికారులను ఈ సందర్భంగా ఆమె కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ అన్న యువ సైన్యం సభ్యులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో..

షాద్‌నగర్: కంసాన్‌పల్లికి చెందిన గొడుగు సత్యనారాయణ కూతురు కృష్ణవేణి వివాహానికి మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్, సర్పంచ్ పద్మ దంపతులు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. పెళ్లి కానుకగా రూ.15వేల నగదు, పుస్తె, మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరమ్మ, నర్సింలు, బాలవర్ధన్‌రెడ్డి, గొల్ల వెంకటయ్య, రవి, యాదయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.